క్లుప్తంగా

మైక్రోబయాలజిస్ట్ సొసైటీ అధ్యక్షుడిగా మదన్‌మోహన్


మదన్‌మోహన్

సిద్దిపేటఎడ్యుకేషన్: మైక్రోబయాలజిస్ట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైక్రోబయాలజీ విభాగాధిపతి డాక్టర్ మదన్‌మోహన్ నియామకమయ్యారు. ఆ సొసైటీ జాతీయ అధ్యక్షుడు దేశ్‌ముఖ్ శనివారం ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా మదన్‌మోహన్ మాట్లాడుతూ సమాజానికి మైక్రో బయాలజీ వల్ల ప్రయోజనం చేకూర్చే దిశగా అడుగులు వేయనున్నట్లు చెప్పారు.

సైకిల్ సవారీతో వ్యాధులు దూరం


సైకిల్ నడుపుతున్న సత్యప్రకాశ్

జగదేవ్‌పూర్(గజ్వేల్): సైకిల్ తొక్కడం వల్ల చాలా వ్యాధులు నయమవుతాయని పీహెచ్‌సీ వైద్యుడు సత్యప్రకాశ్ చెప్పారు. వరల్డ్ హైపర్ టెన్షన్ డే సందర్భంగా శనివారం సైకిల్ సవారీతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైకిల్ నడపడం వల్ల షుగర్, బీపీ, థైరాయిడ్ లాంటి అనేక వ్యాధులను దూరం చేసుకోవచ్చన్నారు. సరైన వ్యాయామం లేకపోవడం వల్ల చిన్న వయసులోనే ఉబ్బసం, నరాలకు సంబంధించిన వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిబ్బంది జయస్వరూప, నాగరాణి, జితేందర్‌రెడ్డి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

సిబిల్ స్కోర్‌తో సంబంధం లేదు


మాట్లాడుతున్న శశికాంత్

దుబ్బాకటౌన్: రాజీవ్ యువవికాస పథకంలో సిబిల్ స్కోరుతో సంబంధం లేకుండానే రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు శశికాంత్ అన్నారు. రాయపోల్‌లో శనివారం ఆయన మాట్లాడుతూ యువతకు ఎలాంటి ఆటంకం లేకుండా రుణాలు మంజూరు చేయాలని అధికారులను కోరామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ స్వామి, నాయకులు ప్రశాంత్, ఇంద్రకరణ్, దుర్గ ప్రసాద్, చందు, యాదగిరి, మల్లేశ్, నరేశ్, స్వామి, నవీన్ తదితరులున్నారు.

ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య: ఎంఈఓ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎంఈఓ కృష్ణ, ఉపాధ్యాయులు

గజ్వేల్‌రూరల్: ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్యను అందిస్తున్నామని ఎంఈఓ కృష్ణ అన్నారు. మండల పరిధిలోని సింగాటం ప్రాథమిక పాఠశాలలో శనివారం బడిబాట కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడీడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సంతోష్, ఉపాధ్యాయులు శేఖర్, కృష్ణ, ఆర్పీలు లింగం, విద్యాసాగర్, శ్రీనివాస్, శ్యామల, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ వైరు చోరీ


ధ్వంసమైన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

మద్దూరు(హుస్నాబాద్): గుర్తు తెలియని వ్యక్తులు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు పగులగొట్టి దాంట్లోని కాపర్‌వైరును చోరీ చేసిన ఘటన గాగ్గిళ్లాపూర్‌లో శనివారం చోటు చేసుకుంది. ఏఈ రాజు తెలిపిన వివరాల ప్రకారం గాగ్గిళ్లాపూర్‌కు చెందిన పుప్పాల నరేందర్, చింతల శ్రీనివాస్ వ్యవసాయ బావి వద్ద ఉన్న 16కేవీ సామర్థ్యం గల రెండు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లను గుర్తు తెలియని వ్యక్తుల పగులగొట్టి అందులోని కాపర్ వైరును ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. చోరీకి గురైన కాపర్ వైరు విలువ రూ.60 వేలు ఉంటుందని, పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు

రోడ్డు ఇలా.. ప్రయాణమెలా?


రామవరం నుంచి మల్లన్నగుట్ట వరకు వేసిన కంకర రోడ్డు

అక్కన్నపేట మండలం రామవరం నుంచి శివాలితండా మీదుగా మల్లన్నగుట్ట వరకు వేసిన కంకర రోడ్డు అధ్వానంగా తయారైంది. బీటీ రోడ్డుకు బదులుగా కంకర వేసి కాంట్రాక్టర్ చేతులెత్తేశాడు. రాళ్లు పైకితేలి ప్రయాణం నరకంగా మారిందని రైతులు, వాహనదారులు వాపోతున్నారు. వాహనాలు జారిపడి చాలా మంది ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో వ్యవసాయ పనులు చేసేందుకు నడిచికూడా వెళ్లలేని పరిస్థితి ఉందని రైతులు వాపోతున్నారు. ఈ కంకర కష్టాలను తీర్చాలని కోరుతున్నారు.

- అక్కన్నపేట(హుస్నాబాద్)

మూడేళ్లయినా.. మోక్షం లేదా!


అసంపూర్తిగా నిలిచిపోయిన జీపీ భవనం

మండల పరిధిలోని ఎల్లాయపల్లి పంచాయతీ భవన నిర్మాణం ప్రారంభించి మూడేళ్లవుతున్నా ఇంకా మోక్షం కలగలేదు. భవన నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరు కావడంతో మూడేళ్ల కిందట పనులు ప్రారంభించారు. స్లాబ్ వరకు వేసి వదిలేశారు. రెండేళ్లుగా పనులు పూర్తిగా నిలిచిపోయాయి. పంచాయతీ భవనం పూర్తి కాకపోవడంతో ప్రస్తుతం మహిళా సంఘం భవనంలో కార్యాలయాన్ని కొనసాగిస్తున్నారు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. త్వరగా భవన నిర్మాణాన్ని పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

- చిన్నకోడూరు(సిద్దిపేట)

అపరిచితులతో అప్రమత్తం

గజ్వేల్‌రూరల్: ప్రజలు అపరిచితులతో అప్రమత్తంగా ఉండాలని గజ్వేల్ సీఐ సైదా సూచించారు. మండల పరిధిలోని రిమ్మనగూడలో శుక్రవారం రాత్రి పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని, ఉన్నత స్థానాల్లో నిలిచినపుడే సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు. యువత ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్‌ల జోలికి పోవద్దని, తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, యువత పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీఐ సైదా

జీలుగ విత్తనాలతో భూమి సారవంతం

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

కొండపాక(గజ్వేల్)/చేర్యాల(సిద్దిపేట)/కొమురవెల్లి(సిద్దిపేట): రైతులకు సబ్సిడీపై జీలుగ, జనము విత్తనాలను వ్యవసాయాధికారులు శనివారం పంపిణీ చేశారు. కొండపాక మండల పరిధిలోని వెలికట్ట, కుకునూరుపల్లి గ్రామాల్లోని ఆగ్రోస్ కేంద్రాల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్‌రెడ్డి రైతులకు సబ్సిడీపై జీలగ విత్తనాలను అందజేశారు. ఆయన మాట్లాడతూ జీలుగ విత్తనాలు భూమిని సారవంతం చేస్తాయన్నారు. వర్షాకాలంలో ఒక్కసారి జీలుగ విత్తనాలను చల్లుకుంటే ఖరీఫ్, రబీ సీజన్లకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏడీఏ బాబూనాయక్, ఏఓ శివరామకృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరశురాములు, ఏఈఓలు రమ్యశ్రీ, సుస్మిత, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా చేర్యాల రైతుసేవ కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి భోగేశ్వర్, కొమురవెల్లి మండల వ్యవసాయ అధికారి వెంకట్రావమ్మ విత్తనాల పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తనాలు కావాల్సిన రైతులు రైతు వేదికలో అనుమతి పత్రం తీసుకోవాలన్నారు. జీలుగ 30 కిలోల బస్తా ధర రూ.2,142, జనుము 40 కిలోల బస్తాకు రూ.2,510 చెల్లించాలని చెప్పారు. ఒక్క బ్యాగు విత్తనాలను మూడెకరాల్లో చల్లు కోవచ్చని, తద్వారా దిగుబడి పెంచుకొని అధిక ఆదాయం పొందవచ్చని చెప్పారు. ఆయా కార్యక్రమాలలో ఏఈఓ రవళి, మహదేవుని శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.


వెలికట్టలోజీలుగ విత్తనాలను అందజేస్తున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

ఆస్పత్రి చిన్న పిల్లల పాలిట సంజీవని

జాతీయ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్


పిల్లలకు సర్టిఫికెట్లను అందజేస్తున్న గోపీచంద్

కొండపాక(గజ్వేల్): సత్యసాయి ఆసుపత్రి చిన్న పిల్లల పాలిట సంజీవనిగా నిలుస్తుందని జాతీయ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ అన్నారు. కొండపాకలోని సత్యసాయి సంజీవని గుండె చికిత్సా కేంద్రాన్ని శనివారం సందర్శించారు. ఆస్పత్రిలో నిర్వహించిన ×గిఫ్ట్ ఆఫ్ లైఫ్ె కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్న పిల్లలకు జరిగిన గుండె ఆపరేషన్లు, అందుతున్న సేవల గురించి తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఖరీదైన వైద్య సేవలను ఉచితంగా అందించడం గొప్ప విషయమన్నారు. అనంతరం ఆపరేషన్లు విజయవంతమైన పిల్లల సర్టిఫికెట్లను తల్లిదండ్రులకు అందజేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి చైర్మన్ శ్రీనివాస్, వరదరాజన్, కృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

‘ఇందిరమ్మ’ నిర్మాణ డబ్బులు రాలేదు..

సెల్‌టవర్ ఎక్కి యువకుడు హల్‌చల్

దుబ్బాకటౌన్: తనకు మంజూరైన ఇందిరమ్మ ఇంటికి పునాది నిర్మాణం పనులు పూర్తి చేసినా ఖాతాలో డబ్బులు జమకాలేదని రాయపోల్ మండలం రామారం గ్రామానికి చెందిన తలారి ఉషయ్య సెల్‌టవర్ ఎక్కి హల్‌చల్ చేశాడు. ఈ ఘటన శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకోగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఉషయ్యకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా పునాది నిర్మాణం పూర్తి చేశాడు. తనతో పాటు పూర్తి చేసిన వారికి రూ.లక్ష జమయ్యాయని, తనకు మాత్రం కాలేదని సంబంధిత అధికారులకు మొరపెట్టుకున్నాడు. అయినా పరిష్కారం లభించకపోవడంతో సెల్‌టవర్ ఎక్కి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు అక్కడికి చేరి ఉషయ్యతో మాట్లాడారు. సంబంధిత అధికారులతో మాట్లాడి డబ్బులు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. దీంతో టవర్ దిగి కిందికి వచ్చాడు. పంచాయతీ కార్యదర్శి మాధవిని వివరణ కోరగా ఉషయ్య బ్యాంక్ ఖాతా నంబరు తప్పుగా ఉందని, మరో నంబరు ఇవ్వడంతో రెండో విడతలో అతని పేరు పంపించామన్నారు. లబ్ధిదారులందరికీ డబ్బులు జమవుతాయని ఎవరూ ఆందోళన చెందొద్దని చెప్పారు.


సెల్‌టవర్ ఎక్కిన ఉషయ్య

విద్యుత్‌షాక్‌తో గేదెలు మృతి

గజ్వేల్‌రూరల్: విద్యుత్‌షాక్‌తో పాడిగేదెలు మృతి చెందిన ఘటన క్యాసారంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వద్యారం నర్సింహులు తన రెండు పాడిగేదెలతో పాటు ఓ దూడను మేత కోసం పొలం వద్దకు తీసుకు వెళ్లాడు. ఈ క్రమంలో కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలు తగిలి గేదెలు, దూడతో పాటు ఆయనకు కూడా విద్యుత్‌షాక్ తగిలింది. దీంతో నర్సింహులును కుటుంబ సభ్యులు ప్రభుత్వాసుపత్రికి అక్కడి నుంచి ఆర్‌వీఎం ఆస్పత్రికి తీసుకువెళ్లారు.

నేడు విద్యుత్ అంతరాయం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పట్టణంలోని 11కేవీ హౌసింగ్‌బోర్డు కాలనీలోని ఫీడర్‌ల మరమ్మతుల కారణంగా ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పట్టణ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ సుధాకర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హౌసింగ్‌బోర్డు కాలనీ, హరిప్రియనగర్, కొత్త బస్టాండ్, ఎంఎల్‌ఏ క్యాంపు కార్యాలయం, ఎస్ఆర్‌నగర్, మధురనగర్ తదితర ప్రాంతాలలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

‘వాలీబాల్’కు ఎంపికలు

సిద్దిపేటజోన్: జిల్లా కేంద్రంలోని వాలీబాల్ అకాడమీలో ప్రవేశాల కోసం జూన్1న ఎంపిక ప్రక్రియ ఉంటుందని జిల్లా యువజన క్రీడలశాఖ అధికారి వెంకట్ నర్సయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రీన్ ఫీల్డ్ స్టేడియంలో ఉదయం 8 నుంచి ఎంపిక ప్రారంభిస్తారని, 14 నుంచి 18 యేళ్లలోపు బాలబాలికలు అర్హులని తెలిపారు. మరిన్ని వివరాలకు 94419 25763, 90145 80816 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

తహసీల్దార్‌కు సన్మానం

చేర్యాల(సిద్దిపేట): తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన దిలీప్‌నాయక్‌ను శనివారం కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొమ్ము రవి ఆధ్వర్యంలో నాయకులు తహసీల్దార్‌కు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి పనులు తొందరగా చేయాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో శంకరాచారి, భానుచందర్, శ్రీనివాస్, రాజేష్, మల్లేష్, బాలయ్య, తిరుపతి పాల్గొన్నారు.


తహసీల్దార్‌ను సన్మానిస్తున్న రవి తదితరులు

రాజ్యాంగబద్ధంగా ఉన్నా.. ఆరోపణలు వద్దు

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య


వెంకటయ్య

దుబ్బాక: రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న తనపై కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అసత్య ఆరోపణలు చేయడం తగదని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. చౌదర్‌పల్లిలో ఎస్సీ, ఎస్టీల భూములు అన్యాక్రాంతమైనా.. తాను పట్టించుకోవడంలేదని శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. భూములు అన్యాక్రాంతమైన రైతులు ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదుచేస్తే న్యాయం చేస్తామన్నారు.

విమర్శించడం సరికాదు

మిరుదొడ్డి(దుబ్బాక): రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య దుబ్బాక కాంగ్రెస్ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డిని విమర్శించడం సరికాదని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాతూరి వెంకట్ స్వామిగౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వెంకటయ్య కేవలం బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలల్లో పాల్గొంటున్నారని, శ్రీనివాస్‌రెడ్డికి అవగాహన లేదనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కార్యక్రమంలో నాయకులు కమలాకర్, బాలుయాదవ్, శంకర్, బాలాగౌడ్, సురేందర్‌రెడ్డి, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లో కలపండి

హుస్నాబాద్‌రూరల్: అక్కన్నపేట మండలంలోని ఆరు గ్రామాలను హుస్నాబాద్ మండలంలో కలపాలని బీఆర్ఎస్ నాయకులు మల్లికార్జున్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఆర్డీఓ రామ్మూర్తికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం ఏర్పాటు చేసినప్పుడు అధికారుల అవగాహన లోపంతో గోవర్ధనగిరి, రేగొండ, గౌరవెల్లి, బొడిగెపల్లి, జనగామ, చౌటపల్లి గ్రామాలను మండలంలో చేర్చారన్నారు. ఈ గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి వెళ్లాలంటే 15 కి.మీలు వెళ్లాల్సివస్తోందని వాపోయారు. నాయకులు శ్యాంసుందర్, వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

రైతులను మోసంచేస్తే చర్యలు తప్పవు

పోలీసు, వ్యవసాయ అధికారులు

చేర్యాల(సిద్దిపేట): నకిలీ విత్తనాలతో రైతులను మోసం చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ ఎల్.శ్రీను హెచ్చరించారు. పట్టణ కేంద్రంలోని విత్తనాలు, ఎరువుల దుకాణాలలో శనివారం ఆయన మండల వ్యవసాయ అధికారి భోగేశ్వర్, ప్రొబేషనరీ ఎస్ఐ సమతతో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణాలలో రికార్డులు, స్టాక్, బిల్లులను పరిశీలించారు. అనందరం మాట్లాడుతూ రైతులు ఎరువులు, విత్తనాలు, పురుగు మందులను కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా రసీదు తీసుకోవాలన్నారు. నాసిరకం, కాలం చెల్లిన విత్తనాలు, పురుగు మందులను అమ్మే షాపు యజమానులపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఏఈఓ రవళి తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లో..

హుస్నాబాద్: వ్యవసాయ అధికారులు సూచించిన విత్తనాలనే కొనుగోలు చేయాలని సీఐ శ్రీనివాస్ సూచించారు. పట్టణంలోని ఎరువుల దుకాణాలలో ఆయన ఎస్ఐ మహేశ్, ప్రొబేషనరీ ఎస్ఐ నవీన్, వ్యవసాయ అధికారి శ్రీయతో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఎరువుల మందులు, విత్తనాలు కొనేటప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు.


చేర్యాలలో రికార్డులను పరిశీలిస్తున్న సీఐ శ్రీను, ఏఓ భోగేశ్వర్ తదితరులు

రసీదు తప్పనిసరి

నంగునూరు(సిద్దిపేట): ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేస్తే రైతులు తప్పని సరిగా రసీదు తీసుకోవాలని వ్యవసాయ అధికారి పద్మ సూచించారు. నంగునూరులో ఎరువుల దుకాణాలను రాజగోపాల్‌పేట పోలీసులతో కలసి తనఖీ చేశారు. అమ్మకం, విత్తన కంపెనీలు తదితర వివరాలను పరిశీలించారు. ఆమె వెంట ప్రొబేషనరీ ఎస్ఐ సౌజన్య, ఏఓ గీత, రంగారెడ్డి తదితరులు ఉన్నారు.

విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయుల కృషి


హుస్నాబాద్: శిక్షణ కేంద్రంలో మాట్లాడుతున్న లింగమూర్తి

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి

హుస్నాబాద్: విద్యార్థుల పరిపూర్ణ అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి అన్నారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఎంఈఓ బండారి మనీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొని మాట్లాడారు. పాఠశాలలకు కావలసిన వనరులు, పుస్తకాలను సమకూర్చడంలో తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

బోధన వినూత్నంగా ఉండాలి

చిన్నకోడూరు(సిద్దిపేట): ఉపాధ్యాయులు విద్యార్థులకు నూతన పద్ధతులతో బోధించాలని ఎంఈఓ యాదవరెడ్డి సూచించారు. మండల పరిధిలోని పెద్దకోడూరు ఉన్నత పాఠశాలలో ఆయన మాట్లాడారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను అమలు పర్చాలన్నారు. కార్యక్రమంలో డీఆర్పీలు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

ఇక ఇబ్బందులు తీరినట్టే..

- అందుబాటులోకి శౌచాలయాలు
- మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి

దుబ్బాక: పట్టణంలోని అంగడి బజార్‌లోని శౌచాలయాలను అందుబాటులోకి తీసుకొచ్చామని, ప్రతి శనివారం అంగడికి వచ్చే వ్యాపారులు, వినియోగదారులకు ఇకపై ఇబ్బందులు తీరతాయని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఇటీవల మరమ్మతులు చేపట్టిన శౌచాలయాలను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిర్వహణలేక అధ్వానస్థితిలో ఉన్న శౌచాలయాలను ఓ ప్రైవేట్ ఏజెన్సీ సహాయంతో మరమ్మతులు చేపట్టి వాటిని సుందరంగా తీర్చిదిద్దామన్నారు. వాటి నిర్వహణ ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించామని, ప్రజలు కొంత రుసుము చెల్లించి వినియోగించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ దిలీప్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


శౌచాలయాలను పరిశీలిస్తున్న కమిషనర్

సంక్షిప్త వార్తలు

◆ **స్వప్న కుటుంబానికి న్యాయం చేయాలి**

సిద్దిపేటజోన్: మహబూబ్‌నగర్‌కు చెందిన తెలంగాణ ఉద్యమ కళాకారిణి స్వప్న కుటుంబానికి న్యాయం చేయాలని, ఆమె కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కళాకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ మద్దెల నర్సింహులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు. రాష్ట్ర సాధన కోసం కళాకారులు ఎంతో కృషిచేశారని గుర్తు చేశారు.

◆ **కేశవరావు ఎన్‌కౌంటర్ ప్రభుత్వ హత్యే**

దౌల్తాబాద్(దుబ్బాక): భారత ప్రజల విముక్తి కోసం పోరాటం చేసిన వీరుడు, అనారోగ్యంతో ఉన్న కేశవరావు ఎన్‌కౌంటర్ ప్రభుత్వ హత్యేనని ప్రగతిశీల ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్ దప్పు శివరాజ్ మండిపడ్డారు. దౌల్తాబాద్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజ్యం పెట్టుబడిదారుల కోసం పని చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

◆ **చర్యలు తీసుకోవాలి: ఎస్ఎఫ్ఐ**

గజ్వేల్‌రూరల్: నిబంధనలు పాటించని కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు వంశీ, ప్రవీణ్ డిమాండ్ చేశారు. గజ్వేల్‌లో శనివారం వారు మాట్లాడుతూ ఆ విద్యాసంస్థలు ఇప్పటికే అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించాయని, పుస్తకాలను వారే విక్రయిస్తున్నారన్నారు. విద్యాశాఖ అధికారులు తనిఖీలు చేపట్టి నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రాజేశ్, అభి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

◆ **ఘనంగా వైశాఖపూజ మహోత్సవం**

దుబ్బాకటౌన్: పట్టణంలో భక్తాంజనేయ దేవాలయంలో శనివారం వైశాఖ పూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అర్చకులు విశ్వప్రసాద్ ఆధ్వర్యంలో ఉదయం నుంచి స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సీఐ శ్రీనివాస్, పీఎస్ఐ అరుణ్ కుమార్ స్వామి వారిని దర్శించుకున్నారు.

◆ **క్రీడలతో మానసికోల్లాసం**

మెదక్‌జోన్: క్రీడలు మానసిక, శరీరకంగా ఎంతగానో ఉపయోగపడుతాయని డాక్టర్ సూఫీ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రం ఇందిరాగాంధీ స్టేడియంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 2025 అండర్ -8, 10, 12 బాలబాలికలకు స్థానిక పోటీలు నిర్వహించారు. ఈ క్రీడల్లో జిల్లా నలుమూలల నుంచి 150 మంది క్రీడాకారులు హాజరయ్యారు. మూడు విభాగాల్లో కొనసాగిన ఎంపికలో పలువురు క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి పోటీలు జూన్ 1న, హైదరాబాద్‌లోని జింఖానా గ్రౌండ్‌లో కొనసాగనున్నాయి. గెలుపొందిన క్రీడాకారులను వైద్యుడు సూఫీ అభినందించారు. కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మధుసూదన్ ,సెక్రటరీ మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

◆ **సైనికులకు సంఘీభావం**

అల్లాదుర్గం(మెదక్): దేశం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న సైనికులకు సంఘిభావంగా శనివారం అల్లాదుర్గంలో బీజేపీ నేతలు తిరంగా ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాలను పట్టుకుని ర్యాలీ చేపట్టారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్తాన్‌కు కోలుకోలేని దెబ్బ తీశామనన్నారు. కార్యక్రమంలో నాయకులు రాములు, బాలరాజు, సతీశ్, భూమిరెడ్డి, రవి, యాదగిరి, శివకుమార్, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

◆ **సమాఖ్య మండల అధ్యక్షురాలిగా మమత**

చిలప్‌చెడ్(నర్సాపూర్): చిలప్‌చెడ్ మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా జగ్గంపేటకు గ్రామానికి చెందిన కొడిపిగంటి మమత ఎన్నికయ్యారు. చిలప్‌చెడ్ ఐకేపీ కేంద్రంలో శనివారం మండల సమాఖ్య పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు. సమాఖ్య కార్యదర్శిగా చిలుక మాధురి, కోశాధికారిగా బట్టు అంజలి ఎన్నికైట్లు ఐకేపీ ఏపీఎం ప్రేమలత ఓ ప్రకటనలో వెల్లడించారు. కార్యక్రమంలో తూప్రాన్ ఏపీయం రుక్మిణి, అకౌంటెంట్ మానస, సీసీలు వరలక్ష్మి, నర్మద, ఆయా గ్రామ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

◆ **భూసారాన్ని బట్టి సాగు చేయాలి**

మనోహరాబాద్(తూప్రాన్): రైతు ముగింట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు శనివారం మండలంలో పర్యటించారు. కోనాయపల్లి(పీటి), పోతారం గ్రామాల్లో రైతులకు ఆయిల్‌పాం సాగు, ఆదాయం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు విజయలక్ష్మి, డాక్టర్ వెంకటేష్, మండల వ్యవసాయ అధికారి స్రవంతి, ఏఈఓ నరేందర్‌గౌడ్, కృపారాణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.